# మీరు నామాకి ఓటు వేస్తే నాకు వేసినట్టే: కందాళ

పాలేరు మే 02 (వుదయం ప్రతినిధి): ఈ పార్లమెంటు ఎన్నికల్లో మీరు నామాకి ఓటు వేస్తే నాకు ఓటు వేసినట్టే అని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అయన మాట్లాడారు. గతంలో నేను ఏం చేశాను. మీతో ఎలాగ ఉన్నానో అందరికి తెలుసున్నారు. పార్లమెంటులో గట్టిగా పోరాడే వ్యక్తి నామా అని అన్నారు.

# గెలిచిన, ఓడిన ప్రజల మధ్యలోనే ఉంటాం



పాలేరు మే 02 (వుదయం ప్రతినిధి):గెలిచిన, ఓడిన ప్రజల మధ్యలోనే ఉంటామని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని యం. వెంకటాయపాలెం గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నామాను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడారు. కార్యక్రమంలో నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఉన్నారు.

# సీపీఐ జాతీయ నాయకునితో సమావేశమైన మాజీ సీఎం కేసీఆర్



ఖమ్మం మే 02 (వుదయం ప్రతినిధి):సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వర రావును బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ఖమ్మంలోని వారి నివాసంకు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పువ్వాడ నాగేశ్వర రావు కేసీఆర్ కి పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనపు ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తణిఖీ.



ఖమ్మం, మే 02 (వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు వైరా అసెంబ్లీ సెగ్మెంట్, అదనపు ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీ బుధవారం చేపట్టినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ల గోడౌన్ లో చేపట్టిన ఇవిఎం ల ఫస్ట్ లెవల్ తనిఖీని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు 3 బ్యాలెట్ యూనిట్ ల అవసరం వున్నందున, అదనపు ఇవిఎం లను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇవిఎం గోడౌన్ లో ఉన్న వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 252 బ్యాలెట్ యూనిట్లు, 252 కంట్రోల్ యూనిట్లు, అదనంగా కేటాయించిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ తనిఖీలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు, తల్లాడల్లో మంత్రి పొంగులేటి, అభ్యర్థి రఘురాం రెడ్డి ప్రచారం



సత్తుపల్లి మే 02 (వుదయం ప్రతినిధి): ఈ లోక్ సభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి ని గెలిపించాలని కోరుతూ.. ఏ న్కూరు, తల్లాడ మండల కేంద్రాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం అన్నారు. మతతత్వ బీజేపీ ఆటలు ఇకపై సాగవు అని, ఇండియా కూటమి కే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మలబద్ధకం ప్రాణాంతకం కావొచ్చు తస్మాత్ జాగ్రత్త

– ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఎమ్. మణిశేఖరన్

మలద్వారం బైటికి చొచ్చుకొచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడి ప్రాణాలు కాపాడిన యశోదాఆసుపత్రి వైద్యబృందం




ఖమ్మం మే 02 (వుదయం ప్రతినిధి):నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ మలక్ పేట్ హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ డాక్టర్ ఎమ్. మణిశేఖరన్ మాట్లాడుతూ తీవ్రమైన మరియు దీర్ఘకాలిక మలబద్ధకం మల ద్వారానికి సంబంధించిన అనేక రకాలైన తీవ్రమైన సమస్యల్ని కలగజేయవచ్చు , గుండెపోటు , కార్డియాక్ అరెస్ట్ లాంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చు అని అన్నారు . కొన్ని పరిస్థితుల్లో కేవలం తీవ్రమైన , దీర్ఘకాలికమైన మలబద్ధకం వల్ల తలెత్తే ప్రాణాంతకమైన అనారోగ్య సమస్యలవల్ల రోగి ప్రాణం పోయే పరిస్థితికూడా తలెత్తచ్చు . నడుము , వీత్తి కడుపు , జననాంగం ప్రాంతాల్లో పట్టేసినట్టుగా ఉండడం , నొప్పి కలగడం , మల విసర్జన సమయంలో తీవ్రమైన అసౌకర్యం కలగడం , నొప్పి కలగడం మలబద్ధకం సాధారణమైన లక్షణాలు . మలబద్ధకానికి సకాలంలో సరైన పరిష్కారం కనుగొనకపోతే మలంలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియా , విషపదార్థాలు తిరిగి రక్తంలోకి చేరే ప్రమాదం ఉంటుందని తెలిపారు . దానివల్ల సెప్టిసిమియా అనే శరీరం మొత్తం ఇన్ ఫెక్షన్ వ్యాపించి , విషతుల్యమయ్యే పరిస్థితి తలెత్తవచ్చు . మలద్వారం బైటికి చొచ్చుకురావడం , వాయడం , విపరీతంగా రక్తం , చీము కారడం , మూత్ర విసర్జన స్తంభించిపోవడం లాంటి ప్రమాదకరమైన పరిస్థితులకు మలబద్ధకం దారి తీయవచ్చు . ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో రోగిని వెంటనే ఆసుపత్రిలో చేర్చి ఆగమేఘాల మీద శస్త్ర చికిత్స చేయాల్సిన పరిస్థితి కూడా రావొచ్చని అన్నారు . ఒక్కోసారి ఇలాంటి పరిస్థితి ప్రాణాంతకం కూడా కావచ్చు . మలబద్ధకం సమస్యతో బాధపడేవాళ్లు తరచూ గట్టిగా , పిట్టం కట్టినట్టుగా ఉండే మలాన్ని విసర్జించడానికి నానా అవస్థలు పడతారు . మల విసర్జన సమయంలో మల ద్వారం చివళ్లు పగిలి తరచూ రక్తం కారుతుంటుంది . మలబద్ధకంతో బాధపడేవారిలో ఎక్కువమంది వంగడానికి , కూర్చోవడానికి , నడవడానికి లేదా లైంగిక సంపర్కానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు . వయసుతో నిమిత్తం లేకుండా ఈ సమస్య ఎవరికైనా రావచ్చు . కొన్ని అధ్యయనాల ప్రకారం నూటికి 16 శాతం మంది పెద్దలు మలబద్ధకం లక్షణాలు , సమస్యలతో బాధపడుతున్నారని తేలింది .60 సంవత్సరాలకు పైబడిన వృద్ధుల్లో మూడింట రెండు వంతుల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి అని అన్నారు . దీర్ఘకాలంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నవారిలో 30 నుండి 67 శాతం మందికి మలద్వారం బైటికి చొచ్చుకొస్తుంది . మల విసర్జన సమయంలో పెద్దప్రేగు టిష్యూ బైటికి చొచ్చుకొచ్చి తిరిగి లోపలికి వెళ్లకుండా అలాగే బైటే ఉండిపోతుంది . దీనివల్ల మల విసర్జన మరింత కష్టతరం అవుతుంది . సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం టిష్యూ క్షీణించడం , కణజాలం చచ్చుబడిపోవడం , సరైన రక్త ప్రసరణ లేక కుళ్లిపోవడం లాంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి . వైద్య పరిభాషలో దీన్ని గ్యాంగ్రేస్ అంటారు . దీనికి అత్యవసర శస్త్రచికిత్స చాలా అవసరం అని పేర్కొన్నారు . మలబద్ధకంతో బాధపడేవారు పేగు టిష్యూ బైటికి చొచ్చుకొస్తున్నట్టు అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి . మల విసర్జన సమయంలో మల ద్వారం చిట్లి రక్తస్రావం కావడం , తరచూ ఆకస్మికంగా తీవ్రమైన కడుపునొప్పి రావడం , ఊహించని రీతిలో శరీరం బరువు తగ్గిపోవడం , గ్యాస్ , జ్వరం , వాంతులు , వెన్నునొప్పి , మలద్వారం వాపు , మూత్ర విసర్జన స్తంభించిపోవడం లాంటి లక్షణాలను గమనించగానే రోగి వెంటనే సరైన వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం ఉందన్నారు . మలద్వారం వాచిపోయి విపరీతంగా రక్తస్రావం అవుతూ , మూత్ర విసర్జన పూర్తిగా స్తంభించిపోయిన 60 సంవత్సరాల వృద్ధుడిని అతని బంధువులు హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారు . ఆ రోగి దీర్ఘకాలంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నాడు . 4 నెలలుగా మలద్వారం బైటికి చొచ్చుకొచ్చి వాచిపోయి రక్తస్రావం అవుతున్న స్థితిలో తను విపరీతంగా బరువు తగ్గిపోయాడు . ఆసుపత్రికి వచ్చేనాటికి 3 రోజులనుండి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం వల్ల తీవ్రమైన నొప్పిని అనుభవిస్తూ మల విసర్జన చేయలేకపోతున్నాడు . ప్రేగులో మలం పెద్దఎత్తున పేరుకుపోయి మూత్రాశయాన్ని నొక్కేయడంతో మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయింది . వైద్య పరీక్షల్లో ఆ రోగికి మలద్వారం తీవ్రస్థాయిలో బైటికి చొచ్చుకొచ్చి వాచినట్టుగా తేలింది . దాదాపు 15 సెంటీమీటర్ల మేర బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం విపరీతంగా వాచిపోయి తీవ్రస్థాయిలో మంటపుడుతోంది . మల విసర్జన చేయలేని స్థితిలో లోపల పేగులో పెద్ద ఎత్తున మలం పేరుకుపోవడంవల్ల మూత్రాశయం బాగా ఒత్తుకుపోయి అతనికి మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయింది . అలాంటి స్థితిలో యశోదా ఆసుపత్రి వైద్య బృందం తో ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఎమ్.మణిశేఖరన్ అత్యవసర శస్త్ర చికిత్స చేసి , బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారాన్ని కత్తిరించి , కుట్లువేసి రోగి ప్రాణాలను కాపాడారు . యూరాలజిస్ట్ సిస్టోస్కోపీ చేసి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం స్థితిని పరిశీలించారు . వారం రోజుల తర్వాత ల్యాప్రోస్కోపిక్ విధానంలో మెష్ రెక్టోపెక్సీ చేశారు . తర్వాత 3 నెలలపాటు రోగిని పరిశీలించిన వైద్యులు తర్వాత థెరిచ్ వైర్ ని తొలగించారు . ఆ తర్వాత రోగి ఎలాంటి అనారోగ్యపరమైన సమస్యలూ లేకుండా మల బద్ధకం సమస్యనుండి , మూత్ర విసర్జన స్తంభన సమస్యనుండి పూర్తిగా కోలుకున్నాడు అని తెలిపారు . నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు , యశోదా ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ అని అన్నారు . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి , శ్రీనివాస్ చిదుర తెలిపారు . మరిన్ని వివరాలకోసం ఈ క్రింది నెంబర్లను ( ఎ.వాసుకిరణ్ రెడ్డిని )9705771230 / 9949998378 సంప్రదించగలరని అన్నారు . ఈ కార్యక్రమంలో పేషంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాలి.



ఖమ్మం, మే 02 (వుదయం ప్రతినిధి):::లోకసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నూతన జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీచేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి ర్యాండమైజేషన్ ప్రక్రియ 2 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఓటర్ల సీక్రెసీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, హెూమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని, స్టాటిక్ సర్వే లెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వీడీయో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. ఎన్నికల అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలు పకడ్బందీగా నమోదు చేస్తున్నామని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని అన్నారు. గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఓటింగ్ లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ సంఘాలతో ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేందర్, మధు, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల తహసిల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాలు అమ్మకాలు



ఖమ్మం, మే 02 (వుదయం ప్రతినిధి):ఖమ్మం అర్బన్ పరిధిలోని 58వ డివిజన్ దొరన్నకాలనీ లో కాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టి అమ్ముకుంటున్న అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు దఫాలుగా రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆర్.టి.ఐ కార్యకర్త బుర్ర సైదారావు గౌడ్ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 58వ డివిజన్ దొరన్న కాలనీ వాసులతో కలసి బుర్ర సైదారావు గౌడ్ మాట్లాడారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని 58వ డివిజన్ ధరన్న కాలనీలో 2012 సంవత్సరంలో నిరుపేదలైన ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. కాగా 2021వ సంవత్సరంలో ప్రభుత్వం వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ప్రాంతంలో 12 ప్లాట్లు ఖాళీగా ఉండడంతో కొందరు అక్రమార్కులు ఆ భూములపై కన్నేసి నిర్మాణాలు చేపడుతున్నారు అనంతరం అమ్ముకుంటున్నారన్నారు. కాలనీవాసులు ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా జిల్లా రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మద్దెల అఖిల్, నారపోగు శేఖర్, షేక్ సోంధుమియా, మున్నేన జగన్, బచ్చులకూర గురుమూర్తి, రాఘవరపు వెంకటేశ్వర్లు, కొలిపాక వెంకట్, యడ్ల శేషగిరి, విజయ్, శ్రీహరి, కోటి, గణేష్, పాపారావు, ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు తమ ఖర్చు వివరాలను పగడ్బందీగా నమోదు చేయాలి.




ఖమ్మం, మే 02 (వుదయం ప్రతినిధి):ఎన్నికల ప్రచారం నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో కట్టుదిట్టంగానమోదు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లు అన్నారు. బుధవారం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు నూతన జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై మొదటి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రచార నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , తదుపరి రెండో తనిఖీ మే 6, మే 10 న మూడో తనిఖీ నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల ఖర్చులు వివరాల తనిఖీ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 35 మంది అభ్యర్థులలో బుధవారం 28 మంది అభ్యర్థులు/ ఏజెంట్లు హాజరయ్యారని, తనిఖీకి హాజరుకాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, తదుపరి తనిఖీలకు తప్పనిసరిగా అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలని,

ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ లో 4వ నెంబర్ కు ఓటెయ్యండి.

- ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు,
మన అభ్యర్థి నిజాయతీ పరుడు: మాజీ మంత్రి విజయరామారావు
మాదిగల ద్రోహి,నయవంచన చేసిన కాంగ్రెస్ ను ఓటుతో పాతరేద్దాం.... ఎం ఆర్ పి ఎస్ నేతలు
- రాజ్యాంగాన్ని గౌరవించని,అమలు చేయని కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి .



సత్తుపల్లి మే 02 (వుదయం ప్రతినిధి):మన కోసం మన అభివృద్ధి కోసం ఓటు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరుమండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. మోడీ ఖమ్మంపై దృష్టి పెట్టారని , ఇప్పటికే పార్టీ అగ్ర నేతలు జెపి నడ్డా, రాజ్ నాథ్ సింగ్ వచ్చారని , త్వరలోనే మోడీ కూడా ఖమ్మం వస్తారని చెప్పారు. భారతదేశం మీద ఎవరైనా కన్నేస్తే.. సర్జికల్ స్ట్రైక్ చేసి దేశాన్ని కాపాడుతున్నారని అన్నారు. భారతదేశం ఐదో ఒక ఆర్థిక స్థితి నుంచి మూడో ఆర్థిక స్థితి ఎదుగుతుంది కానీ ఖమ్మం 10 ఏళ్ల నుంచి అభివృద్ధి జరగలేదన్నారు. ఖమ్మానికి పామాయిల్ బోర్డు తీసుకొస్తా, పత్తి, మిరప గిడ్డంగులు, పరిశ్రమలు తీసుకొస్తా అని పేర్కొన్నారు. రైతులను మోసం చేసిన ఏ వ్యక్తి బాగుపడలేదని కాంగ్రెస్ ను విమర్శించారు. 1000, 2000 రూపాయలు ఇచ్చి మోసం చేసేందుకు వస్తున్నారు, ఖమ్మం ప్రజలు చైతన్యవంతులు వారిని వారిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మోసాలకు మాయమాటలకు లొంగవద్దని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 30, 40 సీట్లు రావని కాంగ్రెస్ కు ఓటు వేస్తే మునిగిపోయినట్లే, 400 సీట్లతో మోడీ ప్రధానమంత్రి అవుతారనీ వినోద్ రావు ధీమా వ్యక్తం చేశారు. నీడ, పండ్లు ఇచ్చే మోడీ చెట్టు ఉంది దాని పక్కనే చెదలు పట్టిన కాంగ్రెస్ చెట్టు ఉంది మనం దేనికి నీళ్లు పోస్తామని ప్రశ్నించారు. ఒక ఛాయ్ వాలా ప్రధాన మంత్రి అయ్యారునీ , ఒక గిరిజన బిడ్డ రాష్ట్రపతి అయ్యారనీ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేది బిజెపి ప్రభుత్వం లోనే అన్నారు. కాంగ్రెస్ మాయమాటల వలలో పడకండి.. కమలం గుర్తుకు ఓటేస్తే ధర్మానికి , న్యాయానికి ఓటేసినట్లే నని తెలిపారు. హస్తం పని చేయడం లేదు , కారు షెడ్డు కు పోయింది అభివృద్ధి వికాసం కావాలంటే కమలం మాత్రమే అని అన్నారు. బ్యాలెట్ లో 4వ నెంబర్ కు ఓటు వేయాలని కోరారు . రోడ్ షోలో పాల్గొన్న మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ దూత తాండ్ర వినోద రావు అన్నారు. ఖమ్మంలో బిజెపి ఉందా అనే వారికి ఇక్కడ జరిగిన భారీ ర్యాలీ సాక్ష్యం అన్నారు. వినోద్ రావు అందరిలో కలిసే వ్యక్తి, భూ దందాలు, సెటిల్మెంట్ చేసే వ్యక్తి కాదని, నరేంద్ర మోడీ నిజాయితీ గల వ్యక్తి వినోద్ రావు టికెట్ కేటాయించారని గుర్తు చేశారు. కరోనా కట్టడి కోసం ప్రధాన మంత్రి మోడీ అనేక చర్యలు చేపట్టారనీ , ఆయనకు రుణపడి ఉన్నామని , ఈ రుణం తీరాలంటే ప్రధాన మంత్రి మోడీ పంపించిన వినోద రావుకు కమలం పువ్వు గుర్తుపై ఓటు వెయ్యాలని కోరారు. జనాలను ప్రధాన మంత్రి మోడీ మభ్యపెట్టలేదనీ, నమ్మించలేదు, కేంద్రం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దేశ సమగ్రత సమైక్యతను కాపాడిన వ్యక్తి మోడీ అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... వర్గీకరణ హామీని నిలబెట్టుకుంటారు ఆ నమ్మకంతోనే బిజెపి మద్దతిస్తున్నామన్నారు. వర్గీకరణకు అనుకూలంగా మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి విన్నవించాం ఎవరు స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీర%శీ% రాజు, అసెంబ్లీ ఇన్చార్జ్ బెల్లంకొండ రవితేజ, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మిత్రా, మండల అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పుల్లారావు, అనిల్, నాయకులు, సుబ్బారావు, వెంకట రామారావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి, మండల నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంకణబద్ధులై పని చేయాలి

- ఈ ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నాం
- కాంగ్రెస్ మోసంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు.
- గడప గడప కు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి
- కార్యకర్తలే కథానాయకులు
- ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా కార్యకర్తల సమావేశంలో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, వే 02( వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ మోసం వల్ల ప్రజల్లో మార్పు వచ్చింది.. ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలతో ఏకమై మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా. కార్యాలయంలో గురువారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమయం తక్కువగా ఉన్నందున అందరం కష్టపడి పని చేద్దామని చెప్పారు.జిల్లాలో కేసీఆర్ సభలు సక్సెస్ అయ్యాయని, ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోందని పేర్కొన్నారు.మంచి వాతావరణం ఉందని, బూత్ స్థాయిలో రాత్రి%శీ% బవళ్ళు కష్టపడి పని చేయాలన్నారు. కార్యకర్తలే కదానాయకులని కష్టించి పని చేస్తే టూ టౌన్ లో మంచి మెజార్టీ ఖాయమన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. 13 న జరిగే ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించి, ఆలోచనలో పడ్డారని, వారిని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో కలిసి ఓట్లు రాబట్టాలని అన్నారు ప్రజలు,కార్యకర్తల వల్లే నాయకులకు పదవులని అన్నారు పార్టీ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని, ప్రజల్లో ఎదగాలన్నారు . రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ సభలకు వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ కు వణుకు పుట్టిందన్నారు. అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రతి ఇంటికి వెళ్లి వారిని కదిలించాలని అన్నారు. ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలని, వారితో కలిసి పని చేస్తే నామ మంచి మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ప్రయోజనాలు నెరవేరాలన్నా నామ నాగేశ్వరరావు గెలుపు తప్పనిసరన్నారు. నామ గెలిస్తే ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, కానీ ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడుంటారో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఈసీ ద్వారా కేసీఆర్ కు నోటీస్ ఇప్పించి, కావాలనే ఆయన్ని 48 గంటల పాటు మాట్లాడకుండా నిర్బంధం చేసారని పేర్కొన్నారు. బీసీ కి రెండోసారి రాజ్యసభ ఇచ్చి గౌరవించిన కేసీఆర్ రుణాన్ని బీసీలంతా తీర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం , బుర్రి వెంకట్, పొన్నం వెంకటేశ్వర్లు,వెంకటరమణ , మోతారపు సుధాకర్, దోరేపల్లి శ్వేత, పగడాల శ్రీదేవి ,వినయ్ , పార్థసారధి, తాజుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

-ఎస్సెస్సీ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులను అభినందించిన ప్రభుత్వ విప్

ధర్మపురి మే 02(వుదయం విలేకరి):విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం ధర్మపురి పట్టణంలోని అంగ్లో వేదిక్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 జీపీఏ సాధించిన 6 గురు విద్యార్థినిలు కె.సహస్ర,సిహెచ్.రక్షిత, శరియా అఫ్షీన్,ఈ.మైమిత, బి.తరుని,ఎస్.ప్రతిక్ష లను గురువారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టనంలో విద్యా సంస్థలను స్థాపించి విద్యార్థులను ప్రతిభావంతులు గా తీర్చిదిద్దడంలో కృషీ చేస్తున్న కరస్పాండెంట్ సంఘనబట్ల దినేష్ ను,ప్రిన్సిపాల్ తోట. శంకర్,డైరెక్టర్ శ్రీనివాస్ లను ప్రత్యేకంగా అభినందించారు.



# చంద్రగిరిని గుండెల్లో పెట్టుకుంటా.

- స్మగ్లర్ కావాలా నిజాయితీపరుడు నాని కావాలా?... నారా లోకేష్.
- నా చివరి శ్వాస వరకు పార్టీకి మచ్చ రానివ్వను.. పులివర్తి నాని
- నన్ను బతికించాలన్న చంపాలన్న మీ ఓటుతోనే సాధ్యం...నాని.
- ఒక్క అవకాశం ఇచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదరించండి..పులివర్త నాని.





తిరుపతి జిల్లా, చంద్రగిరి, మే 02 (వుదయం ప్రతినిధి): నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గురువారం చంద్రగిరి మండలం, అగరాల సమీపంలో" హలో లోకేష్ " కార్యక్రమం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావు ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ పులివర్తి నాని అహర్నిశలు ప్రజల కోసం నిలబడి ఆస్తులు పోగొట్టుకున్నాడని అన్నారు.మీకు ఎర్రచందనం స్మగ్లర్ కావాలా... సొంత డబ్బులు పెట్టే నాని కావాలా... ఆలోచించుకోవాలని ప్రజలను కోరారు. మెరుగైన సేవలూ చేసే వ్యక్తి పులివర్తి నాని అని స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీ పంపించాలని అన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా.. నా గుండెల్లో పెట్టుకుని నియోజకవర్గాన్ని కాపాడుకుంటానన్నారు.చంద్రగిరి, చెవిరెడ్డి, చెవిలో పువ్వు (సిసిసి) గురించి గతంలో పాదయాత్ర సందర్భంగా చెప్పాను. గత 5 సంవత్సరాలుగా మనపై పడి దోచుకున్నాడు, ఎన్నికల వస్తున్నాయంటే చీరలు, వాచీలు, కుక్కర్లు ఇస్తాడు. ఓడిపోతామని ఆయనకు అర్థమైంది.. ఒంగోలుకు పారిపోయాడు, జూనియర్ చెవిరెడ్డిని పోటీలో పెట్టాడు. చందగిరికి ఒక పరిశ్రమ, ఒక ఉద్యోగమైన తెచ్చారా ? అని ప్రశ్నించారు. జగన్ లా పరదాలు కట్టుకుని తిరిగే అలవాటు నాకు లేదు.. నేరుగా సమస్యలు తెలుసుకోవడానికి వచ్చానని చెప్పారు. పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నాను. రాయలసీమకు హామీ ఇచ్చాను హార్టీకల్చర్ తీసుకువస్తాను. 90 శాతం సబ్సిడతో డ్రిప్ ఇరిగేషన్ , పాడి రైతులకు పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. రాయలసీమ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తామని, కడప స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పర్యాటక కేంద్రంగా రాయలసీమను అభివృద్ధి పరుస్తామన్నారు. టీడీపీ, జనసేన, బిజెపి తొలి సంతకం మెగా డిఎస్సీ అని స్పష్టం చేశారు. అన్ని ఉద్యోగాలు కలిపి సింగిల్ నోటిఫికేషన్ ద్వారా జాబ్ క్యాలెండర్ విడుదల చెస్తామని చెప్పారు. గుంతలు కూడా పూడ్చి లేని ప్రభుత్వం సైకో ప్రభుత్వం , డ్రైన్లు ఏర్పాటు చేసింది టీడీపీలోనే.. ఒక్క పరిశ్రమ తీసుకురాని కోడిగుడ్డు మంత్రి కారణంగా పక్క రాష్ట్రాల వారు కూడా ఎగతాళి చేస్తున్నారు. సొంత తల్లి, సొంత చెల్లి.. జగన్ చూసి భయపడుతున్నారంటే తెలుగింటి ఆడపడుచులు ఎలా నమ్మాలి? రాజధాని లేని అనాథ రాష్ట్రం మనది. అధికారంలోకి వచ్చిన వెంటనే గర్వపడేలా అమరావతి పనులు పూర్తి చేస్తామన్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఐటి పరిశ్రమ తీసుకొస్తామన్నారు. నెల రోజుల్లో ప్రభుత్వం వస్తుంది.. ఐటి ఉద్యోగాలు బాధ్యత నేను తీసుకుంటానని లోకేష్ చెప్పారు. జగన్ మద్యం విషంగా మారింది. ఎక్కడ తాగలేని పరిస్థితి.. మద్యం ఆరోగ్యానికి హానికరం... పాత మద్యం విధానాలు తీసుకువస్తామన్నారు. జె బ్రాండ్స్ విషం కన్నా చాలా ప్రమాదం.. క్వాలిటీ మద్యం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటాం...

గతంలో స్కూల్ ఫీజు రీయింబర్స్మెంట్ ఉన్నది.తీసేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు చాలా ఇబ్బందుల్లో పడుతున్నారు. పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ , విదేశీ విద్య తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

నా చివరి శ్వాస వరకు పార్టీకి మచ్చ రానివ్వను.. పులివర్తి నానిలి

నా చివరి శ్వాస వరకు తెలుగుదేశం పార్టీకి మచ్చ రానివ్వనని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. నా ఎదుగుదలకు వెన్ను తట్టి ప్రోత్సహించే వ్యక్తి నారా లోకేష్ అని వెల్లడించారు. తుమ్మలగుంట అపరిచితుడు ఎమ్మెల్యే 2014 నుంచి 2024 వరకు ఏమైనా అభివృద్ధి చేశాడా... ఆయన కుటుంబం మాత్రం బాగా అభివృద్ధి చెందిందన్నారు. నారా లోకేష్ చంద్రగిరిలో యువగళం పాదయాత్ర అప్పుడు ఎమ్మెల్యే ఆస్తులు విలువ 4 వేలు కోట్లు.. ఇప్పుడు 5వేల కోట్లు పెరిగిందన్నారు. సహజ సంపదైన మట్టి, ఎర్రచందనం, ఇసుక అమ్మేశాడు. మఠం భూములు దోచేశారు. తుడాలో 450 కోట్లు ఉంటే.. 80 కోట్లు బ్యాంకు ఓడి తీసుకున్నాడు. తుడాను అప్పుల్లో నెట్టేశాడని విమర్శించారు.గతంలో కాంగ్రెస్, టీడీపీ నాయకులు అధికారులను ఎప్పుడు భయపెట్టలేదు. అక్రమ వసూళ్లు చేయలేదు. ఎమ్మెల్యే చెవిరెడ్డి సబ్ రిజిస్టర్, ఎంపీడీవో, ఆర్డీవో ఆఫీసుల్లో నెలనెలా కమీషన్లు తీసుకుంటాడన్నారు. చంద్రగిరి, తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లావాదేవీలు తెలుసుకునేందుకు దోర్ణకంబాల, మల్లయపల్లి యువతకు 10 వేలు జీతం ఇచ్చి నియమించుకున్నాడని తెలిపారు.అక్కడి లావాదేవీలు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే తెలుసుకుంటున్నాడని చెప్పారు. నేను అవినీతికి పాల్పడితే టవర్ క్లాక్ దగ్గర నిలదీయండి... అవినీతి తావులేకుండా ఆదర్శంగా పని చేస్తానన్నారు. నాని అంటే మీ కుటుంబ సభ్యుడు.. నా చివరి శ్వాస వరకు పార్టీకి మచ్చ రాకుండా పనిచేస్తాను. ఊసరవెల్లి లా ఎన్నికల ముందు వచ్చి కులమతాలకు చిచ్చు పెట్టను. నామినేషన్ రోజు రెచ్చి గొట్టారు. అయినా సంయమనం పాటించాం... ఓటు కు పదివేలు, ఇంటింటికి బంగారం ఇస్తాడు. తీసుకుని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని పులివర్తి నాని చెప్పారు. నన్ను బతికించిన... చంపిన... మీ ఓటు పై ఆధారపడి ఉంటుందని ఒక్కసారి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని నాని కోరారు. 14 ఏళ్ల బాబు పాలనలో లక్షలు ఉద్యోగాలు వచ్చాయి... ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావుయువత నిరుద్యోగులకు సమస్యలు గురించి వాటి పరిష్కారం గురించి నారా లోకేష్ చక్కగా వివరించారు. గత 5 ఏళ్లుగా ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులు వస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం పెట్టుబడులకు కానీ, పరిశ్రమలకు కానీ లేదు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పాలనలో లక్షల ఉద్యోగాలు కల్పించారు. అమెరికాలో ఉన్న ఐటి ఉద్యోగులు 2 కోట్లు పైగా ప్యాకేజీ తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఉద్యోగాలు 25 శాతం మాత్రమే ఉంటాయి, 75 శాతం ప్రైవేట్ పరిశ్రమలు వస్తాయి. కేంద్ర ప్రభుత్వంలో ఆత్మ నిర్భర్ ఇండస్ట్రియల్ పాలసీ ద్వారా సొంతంగా పరిశ్రమలు పెట్టుకోవచ్చు. ఇలాంటి 50 పరిశ్రమలు కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన చెప్పారు. యువత మేల్కోవాలని,, సమర్థవంతుడైన చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచి, ఈ ఎన్.డి.ఏ కూటమిని గెలిపించాలని ఆయన కోరారు.

తుమ్మలగుంట చెరువును కాపాడండి... చెవిరెడ్డి అల్లుడు తోనీష్. :తుమ్మల గుంటలో 100 ఎకరాలు చెరువును కబ్జా చేశారని, చెరువును కాపాడాలని చెవిరెడ్డి అల్లుడు తోనీష్ నారా లోకేష్ ను కోరారు. చెరువులు చట్టప్రకారం చెరువులుగానే ఉండాలి. ఎలాంటి ఆక్రమణలు జరగకూడదు. అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్యుమెంట్స్ పరిశీలించి చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ చెప్పారు.

# సమాజానికి నాలుగో స్తంభంగా జర్నలిస్టులు...

సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు వేణుగోపాల్ జన్మదిన వేడుకలు...



జగిత్యాల మే 02 (వుదయం ప్రతినిధి) సమాజానికి నాలుగో స్తంభంగా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి
జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ కొనియాడారు గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆంధ్రజ్యోతి జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ముక్క వేణుగోపాల్ జన్మదిన వేడుకలను అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం ప్రభుత్వాలు మంచి పాలనను అందించడంలో జర్నలిస్టులు పత్రికా రంగం కీలకంగా వ్యవహరిస్తున్న విషయాలు గుర్తు చేశారు సీనియర్ సిటీజేన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వారికి మా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అందిస్తున్న పరిష్కారం వంటి సమస్యలను ప్రజల దృషికి దమ్మున్న దిన పత్రికగా తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన ఆంధ్రజ్యోతి పత్రిక ద్వారా జర్నలిస్టు వేణుగోపాల్ తెచ్చిన వార్తలు ఎంతో మంది కనికరం లేని కొడుకులు కూతుర్లు వారసులను స్పదింప జేశాయన్నారు ఈకార్యక్రమంలో సిటీ కేబుల్ అధినేత జర్నలిస్టుల రాష్ట్ర నేత టివి సూర్యం కళాశ్రీ సంస్థ అధినేత గుండేటి రాజు జర్నలిస్టు సిరిసిల్ల వేణుగోపాల్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెలుముల ప్రకాష్ పెన్షనర్ల జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం...

సబ్బండ వర్గాల కొరకు అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి బండి సంజయ్...
భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి



కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కథలాపూర్ మండలం హుస్సేన్ రావు పేట గ్రామంలో ఇంటింటికి బిజెపి పేరుతో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని అఘోరంగా మాట్లాడుతూ నెత్తిపై గాడిద గుడ్డు పెట్టుకుని తిరుగుతున్నాడు ముందుగా నువ్వు ఇచ్చిన ఆరోగ్యం వెంటనే అమలు చేయాలని రైతులకు రుణమాఫీ రైతు భరోసా కింద ఎకరాకు 15000 రైతు కూలీలకు 12,000 మహిళలకు 2500 పెన్షన్కు 4000 రూపాయలు అందే విధంగా నిరుద్యోగ భృతి అనేక హామీలు ఇచ్చి మర్చిపోయారు ఈ ఎన్నికల్లో ప్రజలందరూ నరేంద్ర మోడీ అభివృద్ధిని చూసి ఓటు వేస్తారు అదేవిధంగా బండి సంజయ్ కుమార్ సబండ వర్గాల కొరకు అనేక ఉద్యమాలు చేసి అనేకసార్లు జైలుకు వెళ్లారు రాష్ట్ర ప్రజల అభివృద్ధి తన అభివృద్ధిగా ముందుకు వెళ్లిన బండి సంజయ్ కుమార్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎడమల వినోద్ రెడ్డి సాగర్ రాజం ప్రవీణ్ బూత్ కమిటీ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలకు ప్రజలు సహకరించాలి మందమర్రి సి ఐ

మందమర్రి, మే 2 (వుదయం విలేకరి): మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా, ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా మందమర్రి పట్టణంలో సర్కిల్ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి సిఐ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కు ను వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మిత్రా, మందమర్రి ఎస్సై రాజశేఖర్, కాశీపేట్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రామకృష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్ లతో , పాటు 100 మంది కేంద్ర బలగాలు( బి ఎస్ ఎఫ్) మందమర్రి సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ నిర్వహణకు ఏర్పాట్లను చేయాలి.!

**– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



హనుమకొండ, మే 02(వుదయం ప్రతినిధి) : పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కు పకడ్బందీగా నిర్వహణ ఏర్పాట్లను చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు . హనుమకొండ జిల్లా పరకాల లోని ఆర్డీవో కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పరకాల నియోజకవర్గ పరిధిలో మే 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ఏర్పాట్లను గురువారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను పరకాల ఆర్డీఓ కె నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేస్తుండగా వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, బ్యాలెట్ పత్రాలను భద్రపరిచే బాక్సులను కలెక్టర్ పరిశీలించారు. పరకాల నియోజకవర్గంలో 80 ఏళ్ల వయసుపైబడిన వయోవృద్ధులైన 175 ఓటర్లు, 182 దివ్యాంగ ఓటర్లు, 1281 పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉన్నారని పరకాల ఆర్డీవో కె. నారాయణ కలెక్టర్ కు వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 248 ఇతర పార్లమెంట్ నియోజకవర్గాలకి సంబంధించి ఓట్లు ఉన్నాయని, పరకాల నియోజకవర్గ మినహా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని మిగతా నియోజకవర్గాలకు సంబంధించి 251 ఓట్లు, పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో 772 మందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించేందుకు ఏర్పాట్లను చేసినట్లు ఆర్డీవో వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ద్వారా వచ్చిన ఓట్లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూం వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లి రామరాజు ఆధ్వర్యంలో గడప గడపకు బిజెపి ప్రచారం

నల్లగొండ, మే 02, (వుదయం ప్రతినిధి) : లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నల్లగొండ పట్టణంలోని 03వ వార్డు శేషమ్మగూడెం, పాత పల్లె,04వ వార్డు కేశరాజుపల్లిలో స్థానిక నాయకులతో కలిసి నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కారు మూడవసారి కూడా అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ 10 ఏళ్ళ కాలంలో బీజేపీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను గడప గడపకు తిరుగుతూ వివరిస్తున్నామని, నల్లగొండ లో బీజేపీ పార్టీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తమిళనాడు బీజేపీ స్టేట్ జనరల్ సెక్రటరీ తిరుప్పూర్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి ఎ.పి మురుగానందం, యువ మోర్చ నల్లగొండ అసెంబ్లీ కో కన్వీనర్ క్రాంతి యాదవ్, బూత్ అధ్యక్షులు జనపాటి శ్రీనివాస్, బొజ్జ జానేష్ , అన్నపూరి శ్రీను, కోఆర్డినేటర్స్ కత్తుల లింగస్వామి, బంగారి యాదవ్, సంతోష్, శ్రీను, నాగరాజు, వెంకన్న, ముంత ఆంజనేయులు, బుచ్చల నాగరాజు గౌడ్, నక్క కళ్యాణ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకే పార్టీ సభ్యత్వానికి రాజీనామా

**బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన జెడ్పీటీసీ బాధినేని రాజేందర్, ఎంపీపీ రాజమణి**

**త్వరలో భవిష్యత్ కార్యాచరణ**

**జెడ్పీటీసీ బాదినేని రాజేందర**

ధర్మపురి మే 02(వుదయం విలేఖరి): బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకనే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్ ఎంపీపీ రాజమణి పేర్కొన్నారు.గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి మాజీ సీఎం కేసీఆర్ వెంట నడిచి, తెలంగాణ ఉద్యమంలో పాలుపం చుకున్నామని పార్టీకి అన్ని రకాల సేవలు అందించినా పార్టీలో సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపుకు పూర్తి సహకారం అందించినా తమతో అంటి ముట్టనట్లుగానే వ్యవహరించారని అన్నారు. పార్టీలు సరైన గుర్తింపు లేకనే కార్యకర్తల సూచనల మేరకు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తమతో వైస్ ఎంపీపీ సుచందర్ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.



# సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి.

**–సాదినేని పిలుపు.**



బయ్యారం మే 02(వుదయం ప్రతినిధి) :మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

ఈరోజు బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బయ్యారం మండల న్యూడెమోక్రసీ రెండు సంస్థల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో హిందుత్వ ఫాసిజం ఛాయలు అలుముకుంటున్నాయని, పాలకవర్గ పార్టీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఫాసిజానికి మద్దతు నిస్తున్నాయని,ఆర్ఎస్ఎస్ బీజేపీల ఫాసిస్టు భావజాలాన్ని ఓడించడానికి విప్లవ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన అన్నారు. రాజకీయాల్లో డబ్బు, కులం, ఆధిపత్యవాద ప్రభావాలు బాగా పెరిగిపోయాయని, వాటిని ఎదుర్కొని నిలబడడం సామాన్యులకు, విప్లవ సంస్థలకు కష్ట సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఫాసిజాన్ని కేవలం పార్లమెంటు ద్వారానే ఓడించడం సాధ్యం కాదని, ఫాసిస్టు భావజాలాన్ని పార్లమెంటు వెలుపల క్షేత్రస్థాయిలో ఓడించడానికి పూనుకోవాలని ఆయన అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఆదివాసీ గిరిజన దళిత సంబంధం పోరాటం నిర్వహించిందని ఎన్నో త్యాగాలు చేసి ఈ ప్రాంతంలో ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదల కోసం పాటుపడిన విప్లవ పార్టీ అభ్యర్థి మురళీకృష్ణ ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు చింత వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అభ్యర్థి మోకాళ్ళ మురళీక్రిష్ణ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మరో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య పార్టీ నాయకులు,జడ సత్యనారాయణ,నందగిరి వెంకటేశ్వర్లు,యాకన్న,మాధంశెట్టి నాగేశ్వరరావు, మేకపోతుల నాగేశ్వరరావు,బానోత్ నర్సింహ, హెూలీ, పాయం సమ్మయ్య, తొగరు కొమరయ్య,అరెం కోటమ్మ, మేరుగుమల్ల శంకర్,అవిరే నారాయణ రామచంద్రపు మురళి,నేతకాని రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకే పార్టీ సభ్యత్వానికి రాజీనామా

**బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన జెడ్పీటీసీ బాధినేని రాజేందర్, ఎంపీపీ రాజమణి**

**త్వరలో భవిష్యత్ కార్యాచరణ**

**జెడ్పీటీసీ బాదినేని రాజేందర**

ధర్మపురి మే 02(వుదయం విలేఖరి): బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకనే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్ ఎంపీపీ రాజమణి పేర్కొన్నారు.గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి మాజీ సీఎం కేసీఆర్ వెంట నడిచి, తెలంగాణ ఉద్యమంలో పాలుపం చుకున్నామని పార్టీకి అన్ని రకాల సేవలు అందించినా పార్టీలో సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపుకు పూర్తి సహకారం అందించినా తమతో అంటి ముట్టనట్లుగానే వ్యవహరించారని అన్నారు. పార్టీలు సరైన గుర్తింపు లేకనే కార్యకర్తల సూచనల మేరకు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తమతో వైస్ ఎంపీపీ సుచందర్ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.



# జోరుగా గుడుంబా మద్యం అమ్మకం



కాసిపేట ఏప్రిల్ 29 (వుదయం విలేకరి)ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో మళ్లీ గుడుంబా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పచ్చని సంసారంలో చిచ్చులు మొదలు అవుతున్నాయి. మండల కేంద్రంలోని కొన్ని గ్రామాల్లో గత కొన్ని రోజులుగా గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. తనిఖీలు చేయాల్సిన అబ్కారీ శాఖ అధికారులు కనీసం ఆ పల్లెల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇక అబ్కారీ అధికారులతో కలిసి పని చేయాల్సిన పోలీస్ అధికారులు కూడా వాటి అమ్మకాల నియంత్రణ గురించి శ్రద్ధ చూపడం లేదు.

కౌన్సిలింగ్ తో మారిన జీవనాధారం

గతంలో గుడుంబా వ్యాపారం మండలంలోని కొన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున జరిగేది. అలాంటి సమయంలో తరచూ అబ్కారీ శాఖ పోలీస్ శాఖ అధికారులు దాడులు చేస్తూ ఎప్పటికప్పుడు గుడుంబా తయారీ దారులను హెచ్చరిస్తూ గుడుంబా విక్రయాలను తగ్గించారు. వాటి నియంత్రణ ద్వారా వారు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంది అని మొర పెట్టుకోవడంతో పోలీస్ శాఖ వారి సహకారంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి ఉపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించడంతో గుడుంబా తయారీ తగ్గుముఖం పట్టింది. దానితో గ్రామాల్లో గుడుంబా దొరకకపోవడంతో గుడుంబా ప్రియులు చేసేది ఏమి లేక ఎవరి పనులు వారు చేసుకుంటూ సంసారాలను సాఫీగా సాగించారు. దాంతో పల్లెల్లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనడం తో అందరూ హర్షం వ్యక్తం చేశారు

మళ్లీ మొదలైన గుడుంబా అమ్మకాలు

అంత సవ్యంగా సాగుతుంది అని అనుకుంటున్న తరుణంలో మళ్లీ గ్రామాల్లో గుడుంబా వ్యాపారం చాప కింద నీరులా విస్తరిస్తుంది. అబ్కారీ అధికారులు ఇటు వైపు రాకపోవడం, పోలీస్ అధికారులు వారి మీద నిఘా తగ్గించడంతో మళ్లీ యదేచ్చగా గుడుంబా అమ్మకాలు సాగుతున్నాయి. సంఘటనలు జరిగితే తప్ప అబ్కారీ వాళ్ళు గుడుంబా స్థావరాల మీద దాడులు చేయరా అని మహిళకు చర్చించుకుంటున్నరు.

మండలంలో కొని గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నా ఎక్సైజ్ అధికారులకు పట్టడం లేదని వాదనలు వస్తున్నాయి. మండలంలోని నాగారం నుండి ఒక వ్యక్తి కొని గ్రామాల అడ్డాల కు సరఫరా చేస్తున్నట్టు సమాచారం ఇక్కడ తయారైన గుడుంబాను మండలంలోని ఇతర గ్రామాలకు నిత్యం సరఫరా జరుగుతుందని తెల్లవారకముందే అడ్డాలకు గుడుంబా చేరుతుంది మండలంలోని దేవాపూర్ నాయకపుగూడ లో గట్రాపల్లి కి వెళ్లే దారి పక్కన గల కిరాణా షాప్ లో విచ్చలవిడిగా గుడుంబా మద్యం అమ్మకం జరుగుతుంది కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగించే గిరిజనులు స్థానికంగా గుడుంబా మద్యం లభించడంతో త్రాగుడుకు బానిసై వచ్చిన కూలీ డబ్బులు మద్యానికే ధారపోస్తున్నారు అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కిరాణా షాప్ లో గిరిజనుల అవసరాలను ఆసరాగా తీసుకొని చరవాణి ద్విచక్ర వాహనాలను తాకట్టుగా పెట్టుకొని అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తున్నారని అడ్డగోలుగా వడ్డీలు వసూలు చేస్తున్నారనే వాదనలు ఉన్నాయి అధికారులు దృష్టి సారించాలని నిఘా పెట్టి గుడుంబా తయారీ నీ అమ్మకాలను అధిక వడ్డీల దందాను నియంత్రించాలి అని కోరుతున్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ రికార్డుల పరిశీలన



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/వుదయం ప్రతినిధి డోర్నకల్ మండల పరిధిలోని తోడేలగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ను గురువారం ఎస్సి నరేష్ తనిఖీ జరిపి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని ఆపరేటర్ల,జేఎల్ఎంలు, లైన్మెన్లు,సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి, రమేష్, ఏఈ కిరణ్, జేఎల్ఎం, విజయభాస్కర్, లైన్మెన్ కపిల్, తదితరులు పాల్గొన్నారు

# ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి...

**: బిజెపి నాయకులు**



కుత్బుల్లాపూర్, మే 2,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బండారి లేఔట్ లో మల్కాజిగిరి భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుకై ఇంటింటి ప్రచారంలో భాగంగా వారంతపు సంతలో బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్. 29వ డివిజన్ అధ్యక్షులు సచిన్ 28వ డివిజన్ అధ్యక్షులు మాధవరావు సీనియర్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్, రచ్చ చక్రధర్, బాబు చౌదరి, శ్రీనివాసరావు, కాలనీవాసులు అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ విషయమై స్పష్టమైన ప్రకటన...

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి**

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జరిగిన జన జాతర సభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ విషయమై స్పష్టమైన ప్రకటన చేసినందుకు ఇందులో భాగంగా గురువారం బ్యాంకు కు సంబంధించిన 42 కోట్ల రిలీజ్ చేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ చెరుకు రైతులు కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి

# కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి.



పరకాల మే 2 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం ఎలుకుర్తి ఎంపీటీసీ పరిధిలోని ఎలుకుర్తి,ఆరెపల్లి గ్రామాల సమావేశం ఎలుకుర్తి గ్రామంలో, ఊకల్ ఎంపీటీసీ పరిధిలోని ఊకల్,మరియావపురం, కొనాయమాకుల గ్రామాల సమావేశం - కొనాయమాకుల గ్రామంలో నిర్వహించిన బూత్ స్థాయి కమిటీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తాం లిఇంటింటా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయాలు,25 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దామని తెలిపారు.కేంద్రంలో అధికారంలోకిలి లివచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారులి రాష్ట్రంలో ఏ విధంగానైతే 6 గ్యారంటీలో అమలు చేస్తున్నామో,కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లలో వచ్చిన మెజారిటీ కంటే,రెట్టింపు మెజారిటీ తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ. కార్యకర్తలకు సూచించారు. పాత కొత్త అనే విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కష్టపడి మన అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు గ్రామ ప్రజలు పలువురు పాల్గొనడం జరిగింది.

# ఫోక్సో ఆక్ట్ కేసులో నేరస్థుడిని అరెస్టు చేసిన మల్యాల పోలీసులు



జగిత్యాల మే 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందినటువంటి బావు మహేష్ గౌడ్ అనే వ్యక్తిని ఎస్సీ ఎస్టీ అమెండ్మెంట్ ఫోక్సో కేసులో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు అలాగే కేసుకు సంబంధించినటువంటి పూర్వపరాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది 2018 సంవత్సరంలో మల్యాల పట్టణ కేంద్రానికి చెందినటువంటి ఎండి సాజిద్ ఖాన్ దూక సాయి గణేష్ బొట్ల సాగర్ బావు మహేష్ గౌడ్ లపై ఎస్సీ ఎస్టీ అమెండ్మెంట్ పోక్సో( ప్రివెన్షన్ ఆఫ్ చిల్డ్రన్ సెక్సువల్ అఫెన్సెస్) క్రైమ్ నెంబర్ 195/2018 యు లో పలు సెక్షన్లలో నలుగురిపై కేసు నమోదు చేయడమైందని తెలిపారు ముగ్గురు నేరస్తులను అదుపులో తీసుకొని న్యాయస్థానంలో హాజరు పరచడం జరిగిందని ఆ సమయంలో బావు మహేష్ అనే నేరస్తుడు కేసు నుంచి తప్పించుకోవడానికి బయటి దేశానికి పారిపోవడం జరిగిందని తెలిపారు ఈ కేసులో నాలుగవ నేరస్తుడు అయినటువంటి మహేష్ గౌడ్ ఇండియాకి తిరిగి వస్తున్నాడని సమాచారం అందుకున్న మల్యాల పోలీసులు శంషాబాద్ ఎయిర్పోర్టులో సీఐ నీలం రవి ఆధ్వర్యంలో మహేష్ గౌడ్ ను చాకచక్యంగా అదుపులో తీసుకొని న్యాయస్థానంలో హాజరు పరచడం జరిగిందని డిఎస్పి తెలిపారు అనంతరం మల్యాల సిఐ నీలం రవి ని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అభినందించారు

# కెసిఆర్ రోడ్డు షోను విజయవంతం చేయండి....

## వార్డు ప్రజలకు ఆహ్వాన పత్రికను అందజేత...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మే 02 (వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జగిత్యాల పట్టణ 1,2,3,4,17,18,19 వాటిలలో నిజామాబాద్ పార్లమెంట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రతిపక్ష పార్టీల అబద్ధపు హామీలను ఎండగాడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించి 5వ తేదీ ఆదివారం జరగబోయే కేసీఆర్ రోడ్డు షో ఆహ్వాన కరపత్రాలను ప్రజలకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతివాడులో అభివృద్ధి చేసి చూపించమన్నారు కేసీఆర్ రోడ్డు షో ను విజయవంతం చేయాలని కోరారు వార్డు ప్రజలకు అభివృద్ధి తో కూడిన ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా 350 కోట్లతో 4500 ఇరవై డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేపట్టామని కొంత పని మిగిలి ఉంది అని అధికార ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని కోరారు అధికారపక్ష నాయకులు ఉగాదికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం చేపిస్తామన్నారు ఎందుకు చేపట్టలేదు ప్రజలు వార్డులో వారిని ప్రశ్నించాలన్నారు ప్రజల గుండెల్లో కెసిఆర్ ఉన్నారని అన్నారు 9 ఏళ్లలో మారిన జగిత్యాల నియోజకవర్గం గ్రూపు రేఖలు ప్రజలందరూ గమనిస్తున్నారని కావున రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు రాష్ట్రంలోనే అత్యధిక ఇల్లు ఉన్న కాలనీ నూకపల్లి లోని కేసీఆర్ కాలనీ అని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో యావర్ రోడ్డులో వెడల్పు చేశామని ప్రజల భూములు కోల్పోకుండా చూసామన్నారు నేడు పట్టణంలో రహదారుల ఆక్రమణలు పెరిగాయని

వాటిని అరికట్టాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో గోవర్ధన్ రెడ్డిని తప్పక గెలిపించాలని కోరారు మోతే బైపాస్ రోడ్డు అష్ట వంకరలతో రోడ్డు ప్రమాదాలు పెరిగాయన్నారు ఎన్నడూ లేనివిధంగా పట్టణ అభివృద్ధి పనులను తన ఐదు సంవత్సరాల పదవి కాలంలో చేసి చూపించానన్నారు







పార్కులు వైకుంఠధామాలు రహదారులు డివైడర్లు మినీ ట్యాంక్ బండ్ వాటర్ ట్యాంక్ల నిర్మాణం విద్యుత్ స్తంభాల ఏర్పాటు రైతు బజార్లు 24 గంటల విద్యుత్ ఇలా అనేక కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా

చేపట్టడం జరిగిందన్నారు కాంగ్రెస్ బిజెపిపై ప్రజల్లో విశ్వాసం తగ్గిందని ప్రజలందరూ కూడా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు కెసిఆర్ ప్రతిపాదించిన నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో విశేష ఆదరణ ఉందని కావున ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అసలైన భూకబ్జాదారు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) అసలైన భూ కబ్జాదారు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు గురువారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ కూడా భూ కబ్జాదారులే అని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆరోపించడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు

బిఆర్ఎస్ పార్టీని వీడిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు భూకబ్జ చేసింది నిజమైతే ఇన్ని రోజులు వారిని ఎందుకు ఉపేక్షించావని శాసనసభ్యునిగా వారిపై ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు అసలైన భూ కబ్జాదారు నువ్వేనని ఖాదీ బోర్డుకి సంబంధించిన భూములు అక్రమంగా అమ్ముకొని కోట్లాది రూపాయలు వెనుకేసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు అభివృద్ధి విషయం విద్యాసాగర్ రావు మాట్లాడడం హాస్యాస్పదమని అభివృద్ధి అంటే ఏమిటో విద్యాసాగర్ రావు కు తెలుసా అని ప్రశ్నించారు గతంలో ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని తేరిపించని పక్షంలో ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానని చెప్పిన విద్యాసాగర్ రావు ఫ్యాక్టరీ తెరిపించను లేదు ఉరి వేసుకొను లేదని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలుగుదేశం పార్టీకి గౌరవప్రదంగా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి పిసిసి అధ్యక్షునిగా పార్టీ విజయానికి తన వంతు కృషి చేసి ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని జన రంజక పాలన చేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి గురించా నీవు మాట్లాడేదని అన్నారు గతంలో నీవు కోట్లాది రూపాయలు లంచం తీసుకుని ఎమ్మెల్సీకి ఓటు వేసిన విషయం అప్పుడే మర్చిపోయావా ఈ విషయంలో స్వయంగా మీ పార్టీ అధ్యక్షుడే నిన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసునని అన్నారు ముందుగా కాంగ్రెస్ పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించిన నువ్వు తెలుగుదేశం పార్టీ లో చేరి ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ప్రాపకంతో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పదవి చేపట్టి ఆ వెనువెంటనే తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడిచి టిఆర్ఎస్ పార్టీలో చేరిన చరిత్ర నీది అని అన్నారు ఇప్పటికైనా భూకబ్జాదారులు ఎవరో బహిరంగంగా బయటపడితే వారిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు అవినీతి పరులు ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్య లేదని నీలాగా అవినీతికి పాల్పడలే వారిని కాపాడబోమన్నారు అవినీతికి పాల్పడ్డ అతిపెద్ద భూకబ్జాదారు నువ్వే కాబట్టి ఈ 15 సంవత్సరాల్లో ఈ భూకబ్జాదారుల విషయం నీకు గుర్తు రాలేద ఈరోజు ఆరోపణలు చేస్తున్నావా? అని కృష్ణారావు విమర్శించారు ఈసమావేశంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి కోట దుర్గరాజ్ కాస సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్ల పరిశీలన...

## జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్







జగిత్యాల మే 02 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి జగిత్యాల జిల్లా పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను గురువారం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు భద్రతా చర్యల్లో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజారాం పల్లిలో జరుగు బహిరంగ సభ స్థలన్ని ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ మ్యాప్ హెలిప్యాడ్ విఐపి పార్కింగ్ ట్రాఫిక్ రూట్లు సభ స్థాయికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో పాటు ఏఎస్పి శివం ఉపాధ్యాయ డిఎస్పి రఘు చందర్ ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు సిఐ రామ్ నర్సింహారెడ్డి ఎస్సై ఉమాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి డబ్బుల సంచులు మోసిన కేసు దగ్గర్లోనే ఉంది...

## భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) రేవంత్ రెడ్డి డబ్బు సంచుల్లో మోసిన కేసు దగ్గర్లోనే ఉందని జూలై 14 రేవంత్ రెడ్డికి డెడ్ లైన్ అని భారత దేశంలో రామరాజ్య స్థాపన మొదలైందని భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో మల్లాపూర్ మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్లో పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు జూలై 14 వ తేదీ ఎప్పుడు వస్తుందా అని ఓటుకు నోటుకు కేసులో రేవంత్ రెడ్డి

ఎప్పుడు జైలుకు వెళ్తాడు అని ఎదురుచూస్తున్నారు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు రద్దుచేసి ఆర్థికంగా వెనుకబడిన ఏ వర్గానికి చెందిన వారికైనా 10 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రయత్నం మోడీ చేస్తున్నారని మైనార్టీలకు సైతం రిజర్వేషన్ వర్తింప చేస్తారన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి గుడ్లు మోసాడు ఏందని ఎద్దేవా చేశారు గూగుల్ లో గాడిద గుడ్డు పెడుతుందా అని చూస్తే ఆ రాహుల్ పెడతాడని చూపిస్తుందన్నారు ఆయుష్మాన్ భారత్ కింద రూపాయలు ఐదు లక్షల వరకు వైద్య ఖర్చులకు అన్ని వర్గాల ప్రజలకు మోడీ అందజేస్తున్నారన్నారు ప్రారంభానికి ఖర్చు ఎంత అవుతుందో అంతర్జాతీయ సమస్యలతో లెక్కలు వేయించామని ఆ లెక్కలు వేయించిన నెల రోజుల్లోనే షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామన్నారు కాంగ్రెస్ వాళ్లు ప్రజలను మహిళలను నాయకులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతపు చేరికలు చేస్తే కవిత ఎక్కడికి వెళ్లిందో రేవంత్ అక్కడికే వెళ్తారన్నారు ప్రజలు ఈ ఎన్నికల్లో మోడీని ప్రధానమంత్రి చేయాలని ఆలోచనలో ఉన్నారన్నారు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక





మెజార్టీ తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు పంచర్ విజయ్ మల్లాపూర్ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ లవంగ శివ బిజెపి నాయకులు గుగ్గిళ్ళ తుక్కారాం దేవనపల్లి శరత్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ని గెలిపించండి...

## ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్







కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట చిన్న మెట్పల్లి జోగిని పెల్లి గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలను కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించిన కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం

ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి పార్టీ పని చేసిందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు కోరుట్ల మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్లు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి మే 2(వుదయం ప్రతినిధి)పోలింగ్ కేంద్రాల లో ఓటర్లు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవడంలో పి.ఓలు, ఏ.పీ ఓల విధులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,మాంటి సోరీ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయవలసిన పిఓ, ఏపీఓల విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగానికి, అలాగే బాలెట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్ అనుసంధానంపై చేపట్టాల్సిన చర్యలును పి.పి.టి. ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో పాటించాల్సిన జాగ్రత్తలు విషయంలో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా అవగాహన కలిగి ఉండాన్నారు. ఓటరు వివరాలు నమోదు చేసే 17ఏ, టెండర్ ఓటు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ డిక్లరేషన్ వంటి ఫార్మాట్లు నింపుటలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓటు హక్కు విజియోగించుకున్న పురుషులు, మహిళల సంఖ్యను రిపోర్టుల్లో నమోదు చేయాలని, అలాగే ప్రతి 2 గంటలకు ఇచ్చే రిపోర్టులో తెలియ చేయాలని అన్నారు.మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని అందువల్ల తప్పనిసరిగా సి.ఆర్.సి జరిగేలా చూడాలన్నారు. వరంగల్ పార్లమెంటు



స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అందువల్ల మూడు బాలేట్ యూనిట్లు వినియోగించాల్సి ఉన్నట్లు తెలిపారు. బాలేట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ అనుసంధానంపై మాస్టర్ ట్రైనర్లు సూచించిన విధంగా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పిఓ, ఓపిఓ విధులపై తెలుగు, ఇంగ్లీష్ లో తయారు చేసిన కరదీపికలను పూర్తిగా చదవాలని, అపుడు పోలింగ్ ప్రక్రియ, ఫారాలు నింపుటలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 3వ తేదీన ఓపిఓలకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి ఉదయం 10 గంటల వరకు శిక్షణా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్, అవినాష్, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1వ తేదీ లోపు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్ష ఫీజు గడువు

జయశంకర్ భూపాలపల్లి మే 2(వుదయం ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదవ సప్లమెంటరీ పరీక్ష ఫీజు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 16వ తేదీలోగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చెల్లించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 50 రూపాయల అపరాధ రుసుముతో జూన్ 1వ తేదీలోగా చెల్లించవచ్చని పేర్కొన్నారు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ మూడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించబడతాయని తెలిపారు కావున ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు వారి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలు హాజరు కావాల్సిందిగా సూచించారు విద్యార్థులు రీ వెరిఫికేషన్ చేయదలుచుకున్నచో ఒక 1000 రూపాయలు చలానా కట్టి సంబంధిత మెమో హాల్ టికెట్ జతచేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతకంతో కూడిన అప్లికేషన్ ఫామ్ ను మరియు ఏ4 సైజు ఎన్వలప్ కవరు దానిపై విద్యార్థి అడ్రస్సు మరియు ఇంకొక కవర్ పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధించిన అడ్రస్సును రాసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు రీ కౌంటింగ్ కొరకు 500 రూపాయల చలానా తీసి మేడం గుడ్ ఆఫ్టర్ నూన్ సంబంధిత ప్రొఫార్మా నింపి వారి పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకంతో డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ చాపల్ రోడ్డు గన్ ఫౌండ్రి నాంపల్లి హైదరాబాదులో 15వ తేదీలోగా సమర్పించవలసిందిగా తెలిపారు పూర్తి వివరాల కొరకు %షషష. ఎంహ్.వశ్రీఖఅస్త్రుఖఅఖ.స్త్రశీజ.ఱఅ% సందర్శించాల్సిందిగా తెలిపారు.

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు



కుకునూర్ పల్లి 01మే (వుదయం ప్రతినిధి):ఈరోజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎం ఎల్ ఏ నర్సారెడ్డి గారి నాయకత్వంలో లకుడారం గ్రామానికి సంబంధించిన ఈగ రాజు ( చిన్న ), కంకణాల పెద్దలకిష్టయ్య, లస్కర్ శ్రీనివాస్, కంకణాల కొండయ్య,తోడేటి భూమయ్య,చిక్కుడు సుధాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎంపీ ఎలక్షన్లో ముదిరాజ్ కుల సంబంధించిన అభ్యర్థిని నీలం మధు గారిని గెలిపించుకుంటామని లకుడారం గ్రామంలోని కాకుల గడ్డ, కోలోని పంపు చేతి గుర్తుకు బాగా మెజార్టీ ఇస్తామని మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య, మాజీ వార్డ్ మెంబర్, కుమ్మరి బాలేష్, సీనియర్ నాయకులు అండాలమ్మ, పత్తిరి రాము, చిరబోయిన క్రాంతి, లగుడమైన కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో హీరో వెంకటేశ కూతురు ఎన్నికల ప్రచారం

పాలేరు మే 02 (వుదయం ప్రతినిధి)::ఖమ్మం కాంగ్రెస్ లోక్సభ అభ్యర్థి రఘురామిరెడ్డి తరపున హీరో వెంకటేశ్ కూతురు ఆశ్రిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలో ఓ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఖమ్మం పార్లమెంట్ ప్రజలు రఘురామిరెడ్డిని అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా అశ్రిత రాఘురాం రెడ్డి పెద్ద కోడలు అనే విషయం తెలిసిందే.